


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 2 అక్టోబర్ 2025 5 పేజీలు












# విజయాల దశమి.. ఈ దసరా..

## - సకల శుభాలను పంచే పండుగ

## - ఆయుధ పూజ, వాహనపూజకు ప్రాధాన్యత

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

దసరా వచిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా.. దశమి వచిందయ్యా.. దశనే మార్చిందయ్యా.. జయహో దుర్గా భవానీ.. హెూయ్.. వెయ్యరో పువ్వుల హారాన్ని.. హెూయ్.. ఈ పాట చాలు దసరా వైభవాన్ని తెలిపేందుకు.. విజయ దశమిగా పిలుచుకునే దసరాను సకల శుభాలను పంచే పండుగగా భావిస్తారు.. దసరా రోజున ఆయుధ పూజ, వాహన పూజకు ప్రాధాన్యత ఇస్తారు. విందు, వినోదాలతో కోలాహలంగా గడుపుతూ కుటుంబాలన్నీ సరదా.. సరదాగా పండుగను జరుపుకుంటారు.

(వివరాలు లోపలి పేజీల్లో)






















# నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి

**- పోలీస్ కమిషనర్ వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని నగర పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో వివరాలు తెలియజేశారు

**1).విగ్రహాల ప్రతిష్టాపన**

ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.

**2)శబ్ద కాలుష్యం నియంత్రణ**

ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.

**3).ఊరేగింపులు, సభల నిర్వహణ**

ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి. జేలు. సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిషేధం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి



తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ గారి అనుమతి తీసుకోవాలి.

**4).సార్వజనిక ప్రదేశాల్లో నియమాలు**

మాల్స్, సినిమా థియేటర్స్, హోటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటీ నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలి.

**5).డ్రోన్ల వినియోగం పై ఆంక్షలు**

డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపధ్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ,ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.

**6).నకిలీ గల్ఫ్ ఏజెంట్ల నుండిఅప్రమత్తం**

జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

**7). " ఎ " సర్టిఫికెట్ ఉన్న సినిమాల వీక్షణం**

నిజామాబాద్ జిల్లాలో " ఎ " (పెద్దలు) సర్టిఫికెట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు.

**8).బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది. పైన తెలియజేసిన నిబంధనలనుఎవ్వరయినఅతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు / ఎస్.ఐ లకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది:01-10-2025 నుండి తేది:15-10-2025 వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు.

# రాష్ట్ర పక్షి ఎక్కడ ?..

## - కనిపించడమే గగనమైన పాలపిట్ట..

**సూర్య- నవీపేట్**

తెలంగాణలో విజయదశమి అంటే గుర్తొచ్చేది పాలపిట్ట. రంగురంగుల పాలపిట్టను దర్శించుకున్న తర్వాతే దసరా పండుగ పూర్తవుతుంది. పండగ రోజు పాలపిట్టను చూడడాన్ని శుభసూచకముగా భావిస్తారు. అలాంటి పక్షి జాతి సంతతి క్రమంగా తెలంగాణలో క్షీణించిపోతుంది. స్టేట్ ఆఫ్ ఇండియన్ బర్డ్స్ రిపోర్ట్ లో మన దేశంలో అంతరించిపోతున్న పక్షుల జాబితాలో పాలపిట్టకు కూడా చోటు లభించింది. గత ఏడాదితో పోలిస్తే వీటి సంఖ్య 30% తగ్గినట్లు పక్షి జాతుల నివేదిక వెల్లడించింది. పంట పొలాలలో హానికరమైన ఎన్నో రకాల క్రిమి కీటకాలను తినేసే పాలపిట్ట రైతు నేస్తాలలో ఒకటిగా పేరుంది పర్యావరణ పరిరక్షణ, మానవాళికి అవి చేసే మేలు అంతా ఇంత కాదు. సెల్ టవర్ రేడియేషన్, కాలుష్యం, పంట పొలాలలో పురుగుల మందు పిచికారి, వాతావరణ మార్పులు, అడవుల ధ్వంసం వల్ల వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పర్యావర ణవేత్తలు తెలుపుతున్నారు. పూర్తిగా అంతరించిపోకుండా కాపాడేందుకు తాజాగా ప్రభుత్వం నడుం బిగించింది. పాలపిట్టలు గడ్డి మైదానాలు, బీడు భూములు, చిట్టడవులు, బహిరంగ ప్రదేశాలు, మెట్ట ప్రాంతాలలో లభించే క్రిమి కీటకాలు, చిన్నపాటి సరిసృపాలు, ఉభయచరాలను ఆహారంగా తీసుకుంటాయి. వ్యవసాయ భూములను నివాస ప్రాంతాలుగా మార్చడం, చెట్లు, గడ్డి మైదానాలాంటి ప్రాంతాలు కనుమరుగవ్వడం దాని ప్రధాన ఆహారం క్రిమి కీటకాలు, చిన్న కప్పలు, మిడతలు, కీచురాళ్ళు తగ్గిపోయి పాలపిట్ట మనుగడ దెబ్బతింటుంది. భారీ వృక్షాల తొర్రలలో నివాసముంటు సంతానోత్పత్తి చేసుకుంటాయి.



అలాంటి వృక్షాలను తొలగించడంతో ఆవాసాలు కరువై సంతానోత్పత్తి జరగక గణనీయంగా తగ్గిపోతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యవసాయ పొలాలతో పాటు ఎక్కడపడితే అక్కడ కనిపించే పాలపిట్టలు తగ్గిపోవడంతో బంధించి జనాలకు చూపించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పాలపిట్ట మెడ, పొట్ట భాగం ముదురు గోధుమ రంగులో, తెల్లటి గీతలతో ఉంటాయి. తలపై భాగం, రెక్కలు లేత నీలం, ముదురు నీలం రంగులో ఉంటాయి. పాలపిట్టకు కికి, కిదివి, చాషం, చిత్రవాజము, చిత్రవాలము, పాలగుమ్మ, పూర్ణకూటము, సుపర్ణము అనే పేర్లు కూడా ఉన్నాయి. పాలపిట్టను విజయదశమి రోజు చూడడంలో విశేషం ఏమిటంటే పాండవులు అరణ్యం అజ్ఞాతవాసాలను ముగించుకొని రాజ్యానికి తిరిగి వస్తుండగా వారికి పాలపిట్ట వారికి ముందుగా దర్శనమిస్తుంది. పాలపిట్టను చూసిన పాండవులు యుద్ధంలో విజయం సాధిస్తారు. అప్పటినుండి పాలపిట్టను దర్శిస్తే శుభాలు కలుగుతాయని ప్రజలు నమ్ముతుంటారని పెద్దలు చెప్పుతుంటారు. అందుకే విజయదశమి రోజున తెలుగు వారంతా పాలపిట్టను దర్శించుకోవాలని కోరుకుంటారు.

**- పాలపిట్టను బంధిస్తే చర్యలు తీసుకుంటాం..**

విజయదశమి పండుగ సందర్భంగా ఎవరైనా అక్రమంగా పాలపిట్టలను వేటాడిన బంధించిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అటవీశాఖ సెక్షన్ అధికారి జహూర్ హుల్ హక్ తెలిపినారు. ఎవరైనా పాలపిట్టలను వేటాడిన బంధించిన అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరినారు.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర అన్నారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమా వేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ గారు హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో కామారెడ్డి ప్రజలు పోలీసులతో సహకరించాలని ఆయన సూచించారు.



# విజయాల దశమి..

# ఈ దసరా..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

**- శుభ శకునం.. శుభ కార్యాలకు శ్రీకారం..**

దసరా పండుగ రోజున వ్యాపారాలు, దుకాణాలు, నూతన పనులు ప్రారంభిస్తే శుభాలు జరుగుతాయని భావిస్తారు. వస్తువులు కొనుగోలు చేసినా శుభ శకునంగా చూస్తారు. అలాగే కొత్త అల్లుళ్లకు సైతం దసరా రోజున నూతన వాహనాలు కొనుగోలు సంప్రదాయంగా వస్తోంది. దసరా రోజు ప్రారంభించిన దుకాణాలు, కొనుగోలు చేసిన వస్తువులకు ఎలాంటి అరిష్టాలు జరుగకుండా, శుభ ప్రాయంగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తారు. వాహనాలు, యంత్రాలను సైతం కొనుగోలు చేసి పూజలు నిర్వహిస్తారు.

**- జమ్మి చెట్టు, షమీ పూజ ప్రత్యేకత..**

దసరా అంటేనే ముఖ్యంగా జమ్మి చెట్టు వద్ద షమీ పూజ నిర్వహించి తల్లిదండ్రుల, గురువుల, పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. ద్వాపర యుగంలో ధర్మ విజయం కోసం పాండురాజు పుత్రులు పంచపాండవులు జమ్మిచెట్టు పత్రాలను బంగారంగా భావించి తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు పరస్పరం ఇచ్చిపుచ్చుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం ఆచారం. దశమి రోజున పిల్లలు, పెద్దలు నూతన వ స్త్రాలు ధరించి సాయంత్రం నక్షత్రదర్శనం విజయ సమయంలో శమీవృక్షం వద్ద గల అపరాజితా దేవిని పూజించి శ్లోకపఠనంతో ప్రదక్షిణలు చేస్తుంటారు. తల్లిదండ్రులు, సోదరి, సోదరుల దీవెనలు, ఆశీస్సులు తీసుకుంటారు.

# దేశంలో ప్రతిరోజు 40 వేల యూనిట్ల రక్తం అవసరం

**- స్వచ్ఛంద రక్తదాతలకు సన్మానం - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యం లో ఈరోజు జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేయడమే కాకుండా అత్యవసర సమయంలో డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు ప్లేట్ లెట్స్ ను అందజేస్తున్న బద్దం నిశాంత్ రెడ్డినుండి, లక్కబత్తిని రవికుమార్ లను సన్మానించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిరోజు 40 వేలయూనిట్ల రక్తం అవసరం ఉంటుందని, ప్రతి



సంవత్సరం 14 మిలియన్ యూనిట్ల రక్తము వివిధ చికిత్సల నిమిత్తమై అవసరమని ఈ రక్తాన్ని సకాలంలో అందుబాటులో ఉంచాలంటే యువత స్వచ్ఛం దంగా రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. బద్దం నిశాంత్ రెడ్డి, లక్క బత్తిని రవికుమార్ లు నేటి సమాజానికి ఎంతో ఆదర్శంగా నిలిచారని ఆపదలో ఉన్న వారి కోసం సంవత్సరంలో నాలుగు సార్లు రక్తదానం చేయడమే కాకుండా డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి సకాలంలో ప్లేట్ లెట్స్ ను అందజేస్తూ ప్రాణాలను కాపాడుతున్నారని వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు రక్తదానం చేసే వారికి గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ జరిపిన సర్వేలో తెలియడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ట అనిల్ కుమార్, పర్ష వెంకటరమణ, గంప ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఆర్డీఓ పార్థ సింహారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ,డిసిఓ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం ఆధ్వర్యంలో గండి మాసనీ పేట్ లో బుధ వారం ఎల్లారెడ్డి ఆర్ డి ఓ పార్థసింహారెడ్డి చేతుల మీదుగా కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించారు. లక్ష్మాపూర్ మీసంపల్లి ఎల్లారెడ్డి ఏఎంసి లో మిషన్ పల్లి , అడవి లింగాల్ ,భిక్కనూర్ ,శివనగర్, కేంద్రాలలో బుధ వారం నుండి వరి ధాన్యం కొనుగోలు చేస్తామని ఆర్డిఓ పార్థసింహారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో డిటి సురేష్ , రెవెన్యూ గిరిధవార్ శ్రీనివాస్ ఏవో సతీష్ , వ్యవసాయ ఏఈవోలు, ముఖిద్, సొసైటీ కార్యదర్శి విశ్వనాథం , తో పాటు సొసైటీ సిబ్బంది మల్లేష్, బంకంటి సత్యం, సాయిబాబు , దాసు గ్రామల రైతులు పాల్గొన్నారు

## అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని, మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి చెప్పారు. బుధ వారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఓం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక రెడ్డి కళ్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ఓం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. అన్నదాన కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, అఖిలపక్ష నాయకులు, ఓం యూత్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా బి రాజు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలానికి వ్యవసాయ అధికారిగా బి రాజు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన మెట్పల్లి నుండి పదోన్నతి పై వేల్పూర్ కు వచ్చారు. ఇక్కడ పనిచేసిన మండల వ్యవసాయ అధికారిని శృతి నిజామాబాద్ కు బదిలీ అయ్యారు. తన విధి నిర్వహణలో సహకరించిన అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆహ్వానం

**సూర్య వేల్పూర్**

పరమ పూజనీయ డాక్టర్ కేశవరావు బలిరామ్ హెగ్డే వార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని 1925లో విజయదశమి పర్వదినాన స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దీనికిగాను నేడు విజయదశమి రోజున రామన్నపేట గ్రామంలో 100 సంవత్సరాల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులు తెలిపారు. దీనికి వక్త గా ఇందూరు జిల్లా సహ బౌద్ధిక్ ప్రముకు శ్రీధర్ రానున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు హనుమాన్ మందిరంలో కార్యక్రమం ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఇట్టి ఉత్సవాలకు కుటుంబ సమేతంగా పాల్గొనవలసిందిగా సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు.

## ఘనంగా లియాఫీ వ్యవస్థాపక దినోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన**



జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ) 61వ వ్యవస్థాపక దినో త్సవం బుధవారం ఘనంగా నిర్వహి ంచి మిఠాయిలు పంచారు. ఎల్బిసీ కామారెడ్డి బ్రాంచిలో నిర్వహించిన కార్యక్రమంలో లియాఫీ బ్రాంచి అధ్యక్షుడు కదం నారాయణ రావు జెండాను ఎగుర వేశారు. బ్రాంచి మేనేజర్ ఎస్. కృష్ణ మోహన్ ముఖ్యఅతి ధిగా హాజరై ఏజెంట్ల ఐక్యతను ప్రశంసించారు. లియాఫీ జాతీయ నాయ కుడు ఎల్. కిషోర్ చంద్ , సికింద్రాబాద్ డివిజన్ నాయకులు టి.మోహన్, కే. భైరయ్య, క్లియా అధ్యక్షడు వి.రాజారెడ్డి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రమేష్ తదితరులు మాట్లాడుతు.. బీమా ప్రీమియంపై జీఎస్టి రద్దుకు గత పదేళ్లుగా చేసిన పోరాటాలను గుర్తుచేశారు. భవిష్యత్తులో ఎల్ఐసీ లో వందశాతం విదేశీ పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలన్నారు. లియాఫీ ప్రతినిధులు ప్రదీప్ చంద్ జైన్, ఉమాపతి పాల్గొన్నారు.

## నేత్ర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



నేత్ర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మండల నేత్ర వైద్యుడు రవీందర్ పాటిల్ చెప్పారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేసి కంటి అద్దాలు అవసరం ఉన్నవారికి అందించడం జరుగుతుందన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి హేమిమా, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, నర్సింగ్ అధికారి కవిత, ఫార్మసిస్ట్ స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, ఎంఎల్ఎచ్పిలు పూజ, అమిత, ప్రశాంత్, ఏఎన్ఎంలు మాధవి, హేమలత, యశోద, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**సూర్య బీబీపేట్**



బీబీపేట్ మండల కేంద్రం తో పాటు పలు గ్రామాలలో బుధవారంనాడు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా అడ పడుచులను అత్తవారింటికి నుండి పుట్టికీ చేరుకుని నూతన వస్త్రాలు లను ధరించి చిన్న, పెద్ద తేడా లేకుండా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ లోనే బతుకమ్మ సంబరాలు జరుతాయి. బతుకమ్మ ను తీరొక్క పువ్వుల తో తయారు చేస్తారు. గుణగా, తంగేడు, బంతి, చామంతి పులతో తయారుచేస్తారు. తెలంగాణ రాష్ట్రంలో నే ఈ పండగకు పువ్వు లను, గౌరమ్మ పూజిస్తారు. ఆట పాట తో బతుకమ్మ సంబరాలు చేస్తారు. అనంతరం ఊరి చెరువులో నిమజ్జనం చేసి నైవేద్యం సమర్పిచినారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- అదనపు కలెక్టర్**

**సూర్య- బిక్కనూర్**




రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ చెప్పారు. బుధవారం మండలంలోని అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలను కొనుగోలు చేసేందుకు ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ వెంకట్, డి సి ఎస్ డి ఎం శ్రీకాంత్, డిటి కిష్టయ్య, మండల వ్యవసాయ అధికారి నరేందర్, జిపిఓ మల్లేశం, సొసైటీ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాస్ గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఎల్లలు దాటిన శ్రీవల్లి

**- కూచిపూడి లో నృత్యం లో అద్భుత ప్రతిభ**

**సూర్య వేల్పూర్**



కోమన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీవల్లి కూచిపూడి నృత్యం లో అద్భుత ప్రతిభ కనబరచడంతో బాలికకు మలేషియాలోని బతుకమ్మ సంబరాల్లో పాల్గొనే అవకాశం వచ్చినందున అక్కడ శ్రీవల్లి అద్భుత ప్రతిభను కనబరిచింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి శ్రీవల్లి నీ అభినందించి భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలని బాలికను శాలువ తో సన్మానం చేశారు. శ్రీవల్లి తల్లిదండ్రులు చాలా అదృష్టవంతులని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాము మాజీ ఉపసర్పంచ్ పిట్ల సత్యం, బాలిక తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## రిజర్వేషన్ కేటాయించకపోవడం పై వివక్ష

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తెడ్డు శివరాజ్**

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని రామన్నపేట గ్రామానికి గ్రామపంచాయతీ ఏర్పాటై ఇప్పటివరకు ఎన్నో సంవత్సరాలు గడిచినప్పటికిని ఇంతవరకు ఎస్సీ రిజర్వేషన్ కేటాయించకపోవడంపై ఇప్పటివరకు రాజ్యమేలిన ఇప్పుడు రాజ్యమేలుతున్న ప్రభుత్వాలు వివక్ష చూపిస్తున్నాయని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శివరాజ్ అన్నారు. ఎస్సీలకు కేటాయించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న వివక్ష చూస్తుంటే మాకు రాజ్యమేలే సత్తా లేదా చదువు జ్ఞానం లేకుండానే ఉన్నామా అనేది ప్రభుత్వం గుర్తించలేకపోవడం ఆవేదన గురి చేస్తుంద న్నారు. ఈ పరిస్థితి జనాభా లెక్కల్లో లోపం వలన లేక స్థానిక నాయకులు అధికారుల నిర్లక్ష్యాల వల్ల రిజర్వేషన్ కేటాయించకపోవడం అనేది అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. వరకు ఎస్సీ రిజర్వేషన్ కేటాయించక పోవడం దళితులను ఇప్పటికీ చిన్న చూపు చూడడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామన్నపేట గ్రామంలో రిజర్వేషన్ కేటాయింపు పై సమగ్ర పరిశీలన జరిపి వాస్తవాలను ప్రజల ముందు తీసుకువచ్చి దళితులకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఊరు కోసం,చదివిన పాఠశాకు ఎంత చేసిన తక్కువే

## -ఎన్పిడీసీయల్ లైన్మెన్ అట్టెం రాములు

సూర్య,లింగంపేట్

ఊరు కోసం,చదివిన పాఠశాకు ఎంత చేసిన తక్కువేనని ఎన్పిడీసీయల్ లైన్మెన్ అట్టెం రాములు అన్నారు.అయన బుధువార లింగంపేట్ మండల ంలోని శెట్పల్లి గ్రామంలో గ్రామానికి చెందిన ఉద్యోగస్థులు,విద్యావంతులు ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉద్యోగ, విద్యావంతుల వేదికలో మాట్లాడారు మేము చదువుకున్నప్పుడు ఎలాంటి వసతులు లేకున్నా పాఠశాలలో నేలపైన కూర్చుని కష్టపడి ఇష్టంతో చదువుకొని తల్లి,దండ్రుల సహకారంతో ఉన్నత చదువులు చదివి ఉద్యోగస్తు ల మైనమన్నారు. సొంత గ్రామాన్ని,విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను మరువద్దని ఉద్దేశంతో పాఠశాలకు ఉద్యోగ,విద్యావంతుల సహకారంతో లక్ష రూపాయల డెస్క్ లు,టేబుల్స్,బెంచీలు



విద్యార్థులకు డ్రెస్సులను అందజేయడం సంతోషంగా ఉందన్నారు.అనంతరం ఉపాధ్యా యులు అంద్యాల శంకర్,బొడ్డు బాలరాజు ,కుమ్మరి కృష్ణమూర్తి,గగనం కిష్టయ్యలు పాఠ శాల,ఊరుకోసం మాట్లాడాతు పాఠశాలకు, గ్రామానికి ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే మావంతు సహకారం అందించేందుకు ముందుంటామన్నారు.పాఠశాల విద్యార్థులకు, భోజనాలు ఏర్పాటు చేసి వారితో భోజనాలు చేశారు.గత మూడు సంవత్సరాలుగా పాఠశాలకు సహకారాలు అందిస్తున్నామన్నారు.పాఠశాలకు పలు రకాల సహకారాలు అందిస్తున్న ఉద్యోగ, విద్యావంతులను గ్రామస్తులు అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్యామల, అనురాధ, రాములు,సర్దార్,సీనియర్ ఉద్యోగ స్తులు అట్టెం పరువయ్య,ముత్తి బాలయ్య,పిల్లి బషయ్య,పిల్లి శివరాములు,బందరబోయిన సత్యనారాయణ,బందరబోయిన రమేష్, బంద రబోయిన అజయ్,అట్టెం ఆదిరెడ్డి,పిల్లి సురేష్, గ్రామ పెద్దలు,యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కబడ్డీ పోటీలు నిర్వహించిన బిజెపి యువ నాయకుడు శివకుమార్

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో నాలుగవ (4) వార్డు పోసానిపల్లి లో బుధవారం బిజెపి యువ నాయకులు జంగ శివ కుమార్, తల్లిదండ్రులు జంగ కిష్టయ్య ఇంద్రవ్వ జ్ఞాపకార్థంతో గ్రామంలో ఉన్న యువకులతో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు మొదటి బహుమతి 1500 నగదు రెండో బహుమతి 1000 నగదు రూపాయలు గెలుపొందిన వారికి అందజేస్తామని తెలిపారు

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్ మాజీ మండల అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి పాటు గ్రామంలోని యువకులు పాల్గొన్నారు

## దుర్గా మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

సూర్య- బిక్కనూర్



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగం గా మండల కేంద్రంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద ప్రతిష్టించిన దుర్గామాత మండపం వద్ద బుధవారం పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానిక అంగడి బజార్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషా లతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమ ంలో అఖిలపక్ష నాయకులు తాటిపాముల లింబాద్రి, మాజీ ఉపసర్పంచ్ బోడ నరేష్, నాయకులు బోండ్ల రామచంద్రం, ప్రభాకర్, నీల ఆంజనే యులు, నర్పత్ సింగ్ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అధ్యక్షుడికి సన్మానం

సూర్య- నవీపేట్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన బసవ లక్ష్మీ నర్సయ్య ను ఘనంగా సన్మానించారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షులు బసవ లక్ష్మీ నర్సయ్య ను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక సంస్థల ఎన్నిక లలో భారతీయ జనతా పార్టీ జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు. ఆయనను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి మైస రాద, ఐటీ సెల్ ఇన్చార్జి పిల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షులు బండారు రాజశేఖర్, కన్వీనర్ ఆనంద్, భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండగ కానుకగా పేద పిల్లలకు దుస్తుల పంపిణి

సూర్య,బీర్కూర్



దసరా పండుగ సందర్భంగా మున్నూరు కాపు ఉద్యోగుస్తుల ఆధ్వర్యంలో పేద పిల్లలకు కొత్త దుస్తులను పంపిణీ చేశారు. ఉద్యోగుల సంఘం అధ్య క్షుడు అంబయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిరుపేద పిల్లలకు బట్టలు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. మాట్లాడే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న, అన్న విధంగా పేద పిల్లల కోసం ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగులందరం కూడా ముందుకు వస్తామని, కొత్త బట్టలు పంపిణీ చేయడం ద్వారా పేద పిల్లల కళ్ళల్లో ఆనందం చూడడమే మా యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. అనంతరం పోచమ్మ గల్లీలోని భవానిమాత వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు శ్రీనివాస్,విట్ఠల్, శ్రీకాంత్, నాయకులు విజయ్ ప్రకాష్, విట్టల్ ,రాములు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని జన్మదినోత్సవం

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ అలీ షబ్బీర్ తనయుడు మహమ్మద్ ఇలియాస్ కైలాస్ శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయడం జరిగింది.డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కైలాస్ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్న కామారెడ్డి ప్రజలు అభిమానులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తమ అభిమాన నాయకుని జన్మదినంలో తమ ప్రియతమ నాయకుని పై ఉన్న ప్రేమ అభిమానాన్ని ఫ్లెక్సీలు కట్టి బాణాసంచాలు పేల్చి కేకులు కట్ చేసుకుని ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత సన్నిధిలో అన్న ప్రసాదం

సూర్య కామారెడ్డి టౌన్



బుధవారం రోజు కామారెడ్డి పట్టణంలో దేవునిపల్లి విద్యుత్ నగర్ కాలనీ 12 వ వీధి లో శివ గణేష్ దుర్గామాత మండపం వద్ద అన్న ప్రసాదం చేశారు, ప్రసాద దాత శ్రీమతి & శ్రీ. కాసర్ల గోదావరి – స్వామి 12 వ వార్డు మాజీ కౌన్సిలర్ ,కాలనీ వాసులందరిని కుటుంబ సమేతంగా భక్తులు అందరు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఘనంగా పూజలు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు

## డ్రగ్స్ వద్దు - క్రీడలు ముద్దు

సూర్య మోపాల్

యువకులు మత్తు పదార్థాలను బానిసలుగా కావొద్దని ఎస్ ఎచ్ ఓ సుస్మిత సూసించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'డ్రగ్స్ వద్దు –:క్రీడలు ముద్దు' అనే నినాదంతో మోపాల్ శివారు లోని ఓ ప్రయివేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన టోర్నిని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలను యువత దూరంగా ఉండాలనే ఉద్దేశంతో సెలవుల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి 11జట్లు టోర్ని లో పాల్గొంటున్నాయని, మూడు రోజుల పాటు పోటీలు కొనసాగుతాయాన్నారు. టోర్ని విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. ఏఎసైలు నాగభూషణం, శివాలాల్ తదితరులున్నారు.

## చెరువులో పడి వృద్ధుడు మృతి

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన జోగిని చిన్న మల్లయ్య 62 అనే వృద్ధుడు ప్రమాదవ శాత్తు చెరువులో పడి మృతి చెందాడని లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గత రెండు నెలల నుండి హైదరాబాదులో కుటుంబంతో కలిసి కూలి చేసుకుంటూ జీవిస్తు, బతుకమ్మ పండుగ కోసం ఐలాపూర్ వచ్చి సెప్టెంబర్ 28 న డబ్బుల కోసం భార్యతో గొడవపడ్డా డు,అదేరోజు రంగంపేటలో ఉంటున్న తన పెద్ద కొడుకు వద్దకు వెళ్లి తిరిగి సెప్టెంబర్ 30 న ఐలాపూర్ గ్రామానికి తిరిగి వచ్చి,ఇంటికి పోకుండ ఐలాపూర్ చెరువు వద్ద బట్టలు ఉతుకుంటుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ నీటిలో పడగా ఈతరాక నీటిలో మునిగి చనిపోయాడన్నారు.మృతుని భార్య రాజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

## కారును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

### - ఒకరికి గాయాలు

సూర్య కమ్మర్పల్లి





మండల కేంద్రం చివరిలో గల రైస్ మిల్ వద్ద బుధవారం కారును ఆర్టీసీ బస్సు అతివేగంతో ఢీ కొట్టింది.ఈ ఘటనలో ఒకరికి కారు డ్రైవర్ కి గాయాలు అయ్యాయి. మెట్పల్లి మండలం రాజేశ్వరరావు పేట్ కు చెందిన దుంపల సాయి (28) ఎయిర్ పోర్ట్ నుండి స్వగ్రామానికి వెళ్తుండగా కరీంనగర్ డిపో 2 చెందిన ఆర్టీసీ బస్సు వరంగల్ నుండి నిజామాబాద్ కు వస్తుండగా కమ్మర్ పల్లి మండల కేంద్రం చివరిలో కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు అతివేగంతో ఉండగా కారును ఢీకొట్టడంతో కారు నడిపిస్తున్న దుంపల సాయికి గాయాలయ్యాయి .సంఘటన స్థలంలో ఉన్నవారు 108కు సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని దుంపల సాయికి ప్రధమ చికిత్స అందించారు.ఈ ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు కమ్మర్ పల్లి ఎస్ఐ జి.అనిల్ రెడ్డి తెలిపారు.

## కబడ్డీ క్రీడాకారులను, కోచ్ ను సన్మానించిన ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు

సూర్య ఇందూర్



ఈ నెల 25వ తేదీ నుండి 28 వ తేదీ వరకు ముప్కాల్ నిర్వహించిన 35వ అంతర్ జిల్లాలో సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ కబడ్డీ ఛాంపియన్షిప్ 2025 క్రీడా పోటీలలో పాల్గొన్న ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులను ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమం లో ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ N. అంజయ్య , జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే గంగాధర్ రెడ్డి , జాయింట్ సెక్రటరీ రాజకుమార్ పీడీ, ఎస్సై ప్రదీప్ గారు, దినేష్ సంజీవ్ థామస్ గంగారం రాజు గంగారం , శ్రీకాంత్ గణేష్ రాము జావేద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

